THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Monday, February 8th, 2010

# వీధి కుక్క పిల్లల దత్తత

బెంగళూరు, ఫిబ్రవరి 7 (న్యూస్‌టుడే): పిడికెడుమెతుకుల కోసం ఆకలి ఎదురు చూపులు చూడాల్సిన దుస్థితి ఇక ఆ కుక్క పిల్లలకు ఎంతమాత్రం ఉండదు. వాటిని ముద్దుగా పెంచుకునేందుకు కొత్త యజమానులు ముందుకొచ్చారు. వీధి కుక్కల్ని దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని జైన్ విశ్వవిద్యాలయం ఆదివారం ఇక్కడి కరుణ సంస్థ ప్రాంగణంలో నిర్వహించింది. ఎనిమిది వీధి కుక్క పిల్లలను విద్యార్థులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా కరుణ సంస్థ ప్రతినిధి రామకృష్ణ మాట్లాడుతూ నగరంలో 2.43 లక్షల వీధి కుక్కలున్నట్లు చెప్పారు. ఒక్కో విద్యార్థి ఒక్కో కుక్కను దత్తత తీసుకుంటే నగరంలో వీధి కుక్క ల సమస్యే ఉండదన్నారు. యువతలో వీధి కుక్కల్ని పెంచుకోవడంపైజాగృతి కల్గించేందుకు జైన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు.



ఎంత బొద్దుగా ఉందో కదూ!